క్లుప్తంగా

పీజీ అధ్యాపకుడికి ఓయూ డాక్టరేట్



కొల్లాపూర్: పట్టణంలోని ప్రభుత్వ పీజీ సెంటర్‌లో ఎంబీఏ విభాగంలో అధ్యాపకుడిగా పని చేస్తున్న పోలోజు ప్రవీణ్ కుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఏ స్టడీ ఆన్ ట్రెనింగ్ స్ట్రాటజీస్ విత్ ఈక్విటీ ఆప్షన్స్ టూ మేనేజ్ ప్రైజ్ రిస్క్ అనే అంశంపై ప్రొఫెసర్ ఆర్.వెంకటేశ్వర్‌రావు పర్యవేక్షణలో పరిశోధనలు చేశారు. పరిశోధనలు పూర్తికావడంతో ఆయనకు ఓయూ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. డాక్టరేట్ అందుకున్న పోలోజు ప్రదీప్‌కుమార్‌ను పీయూ వైస్ చాన్స్‌లర్ జీఎన్ శ్రీనివాసులు, రిజిస్ట్రార్ రమేష్‌బాబు, కొల్లాపూర్ పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ మార్క్‌పోలోనియస్ తోపాటు అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రారంభ పరీక్షలు నిర్వహించాలి

తిమ్మాజిపేట: ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ప్రారంభ పరీక్షలు నిర్వహించి వారి ప్రతిభా సామర్థ్యాన్ని గుర్తించాలని మండల విద్యాధికారి సత్యనారాయణశెట్టి ఉపాధ్యాయులకు సూచించారు. మండల పరిధిలోని సూర్యనాయక్‌తండా, ఇందిరానగర్‌తండాలలోని పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని ఎంఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు ప్రారంభ పరీక్షలు నిర్వహించారు. ఎఫ్ఏ1 మార్కులు, విద్యార్థులకు చదవడం, రాయడం నేర్పించాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

గౌడ రాష్ట్ర కార్యదర్శిగా సురేష్‌గౌడ్

మన్ననూర్/అమ్రాబాద్: తెలంగాణ గీతా కార్మిక సంఘం (గౌడ) రాష్ట్ర కార్యదర్శిగా అమ్రాబాద్‌కు చెందిన సురేష్ గౌడ్‌ను నియామకం అయ్యారు. ఈ మేరకు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు రామారావుగౌడ్ ఆదేశాల మేరకు బుధవారం నాగర్‌కర్నూల్‌లో రాష్ట్ర అధ్యక్షుడు గుండ్రాతి నారాయణగౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ గౌడ కులస్తుల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



సాక్షి, నెట్‌వర్క్: సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కల్వకుర్తి సీఐ నాగార్జున అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేసి మాట్లాడారు. వ్యక్తిగత సమాచారం ఎవరికి చెప్పొద్దన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైబర్ జాగృతి దివస్‌లో భాగంగా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కొల్లాపూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్‌ఐ హృషికేశ్, అదే విధంగా కోడేరు మండల కేంద్రంలోని మాడల్ స్కూల్‌లో ఎస్‌ఐ జగదీశ్వర్, ఊర్కొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకట బలరామయ్య పాఠశాలలో ఎస్‌ఐ కృష్ణదేవరాయలు, తాడూరులో ఎస్‌ఐ గురుస్వామి సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. పిన్సిపాల్ రాంరెడ్డి, ఎస్‌ఐ మాధవరెడ్డి, ప్రిన్సిపాల్ గోపాల్‌రావు, ఎస్‌ఐ కురుమూర్తి, విద్యార్థులు ఉన్నారు.

కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు

బిజినేపల్లి: మండలంలోని ఖానాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ముర్రుపాల ప్రాధాన్యాన్ని పంచాయతీ కార్యదర్శి పవిత్ర వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉద్యోగులు రాధమ్మ, విజయలక్ష్మి, సుమతి, ఏఎన్‌ఎం కళాశాతి, కవిత, శారద, మల్లిక, పద్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట: తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని డాక్టర్ సరిత అన్నారు. మండలంలోని చేగుంట అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. అంగన్‌వాడి సూపర్‌వైజర్ పద్మ, ఏఎన్‌ఎం సుల్తానా, అంగన్‌వాడీ టీచర్లు నిర్మల, లక్ష్మి, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

కోడేరులో..

కోడేరు: మండలంలోని రాజాపూర్ అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అంజనమ్మ, సఫీదాబేగం, సౌజన్య, శిరీష, శాంతమ్మ, కార్యదర్శి విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

చారకొండ: కేజీబీవీలో నైట్ వాచ్‌మెన్ ఖాళీగా ఉన్న పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి ఝాన్సీరాణి బుధవారం తెలిపారు. ఆసక్తి గల మండలంలోని స్థానిక మహిళలు పదో తరగతి అర్హత గల వారు సంబంధిత పత్రాలతో ఈనెల 11 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

అసంపూర్తిగా పంట కాల్వలు

- సాగునీరు అందక రైతుల ఆందోళన
- పట్టించుకోని అధికారులు, పాలకులు



జొన్నలబొగడ వద్ద అసంపూర్తిగా ఉన్న పంట కాల్వ

పెద్దకొత్తపల్లి: కేఎల్‌ఐ ప్రాజెక్టు నుంచి రైతులకు సాగునీరు అందించే పంట కాల్వలు లేకపోవడంతో మండలంలో పది గ్రామాల రైతులకు సాగునీరు అందక ఒకే పంటను సాగుచేసుకోవాల్సిన దుస్థితి. 2010వ సంవత్సరంలో కేఎల్‌ఐ ప్రాజెక్టు ద్వారా ఎల్లూరు రిజర్వాయర్ నుంచి సింగోటం చెరువు, జొన్నలబొగడ రిజర్వాయర్, గుడిపల్లి రిజర్వాయర్ నుంచి రైతులకు సాగునీటిని గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం విడుదల చేశారు. గతంలో తీసిన పంట కాల్వలు అసంపూర్తిగా తవ్వి వదిలేయడంతో పెద్దకొత్తపల్లి మండలంలోని పది గ్రామాల రైతులకు సాగునీరు అందక వానాకాలం పంటలతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది.

వృథాగా సాగునీరు..

ఆదిరాళ్ల నుంచి ముష్టిపల్లి మీదుగా వెళ్లే పంట కాల్వ ముష్టిపల్లి గ్రామం దాటే వరకే ముగించడంతో కాల్వ నుంచి నీరంతా వృథాగా పోతోందని రైతులు వాపోతున్నారు. పెద్దకొత్తపల్లి కుమ్మరిగుట్ట నుంచి వచ్చే పంట కాల్వను గోపినేని చెరువు వద్ద వదిలివేశారు. బాచారం, పెద్దకారుపాముల, పెద్దకొత్తపల్లి రైతులకు సాగునీరు అందక వేసవికాలంలో రెండో పంటను సాగుచేయడం లేదు. జొన్నలబొగడ నుంచి ఇతర గ్రామాలకు వెళ్లే కాల్వను జొన్నలబొగడ వద్దనే వదిలివేయడంతో రైతులకు సాగునీరు అందడంలేదు. జొన్నలబొగడ రిజర్వాయర్ నుంచి బాచారం హై లెవల్ కాల్వ నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సర్వే చేయించి డీపీఆర్ సిద్ధం చేయించారు. ప్రభుత్వం మారడంతో ఆ కాల్వ పనులు చేపట్టలేదు.

సాగునీరు అందని గ్రామాలు

బాచారం, పెద్దకొత్తపల్లి, జొన్నలబొగడ , పెద్దకారుపాముల, నాయినిపల్లి, జగన్నాథపురం, చిన్నకొత్తపల్లి, యాపట్ల, కొత్తయాపట్ల, మారేడుమానుదిన్నె గ్రామాలకు పంట కాల్వలు లేకపోవడంతో సాగునీరు అందక 20 వేల ఎకరాల్లో రైతులు వర్షధార పంటలకే పరిమితమవుతున్నారు. రెండవ పంట సాగుచేసేందుకు సాగునీరు లేకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. అర్ధాంతరంగా నిలిచిన పంట కాల్వలను పూర్తి చేసి సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు.

వచ్చే ఏడాది పనులు చేపడుతాం

ప్రస్తుత వానాకాలం సీజన్‌లో కేఎల్‌ఐ కాల్వల ద్వారా రైతులకు సాగునీరు విడుదల చేశాం. పెండింగ్ పంట కాల్వల నిర్మాణాలను వచ్చే ఏడాది చేపట్టి రైతులందరికి సాగునీరు అందేలా కృషి చేస్తాం. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తాం.

– విజయభాస్కర్, ఎస్‌ఈ, కేఎల్‌ఐ, నాగర్‌కర్నూల్

గోబినేని చెరువు కాల్వను తవ్వించాలి



పెద్దకొత్తపల్లి కుమ్మరి గుట్ట వద్ద ఉన్న పంట కాల్వను బుడ్డల మిల్లు వరకు తవ్వి వదిలివేయడంతో పెద్దకొత్తపల్లి, బాచారం, పెద్దకారుపాముల గ్రామాల రైతులకు సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నాం. గోబినేని చెరువు కాల్వను తవ్వితే ఇబ్బందులు తొలగుతాయి.

– అశోక్‌గౌడ్, రైతు, పెద్దకొత్తపల్లి

కాల్వల నిర్మాణాలు చేపట్టాలి



మండలంలో ఆదిరాళ్ల గోబినేని చెరువు బాచారం, జొన్నలబొగడ పంట కాల్వల నిర్మాణాలను పూర్తి చేయాలి. అసంపూర్తిగా వదిలేయడంతో సాగునీరు అందడం లేదు. సమస్య పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, కేఎల్‌ఐ అధికారులు కృషి చేయాలి.

– కె.సుదర్శన్‌రెడ్డి, రైతు, నక్కలపల్లి

హామీలు అమలు చేసే వరకు పోరాటం



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆచారి తదితరులు

కల్వకుర్తి రూరల్: ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసేవరకు పోరాడుతామని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర నాయకుడు తల్లోజు ఆచారి అన్నారు. బుధవారం పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. పాలమూరు చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ చేపట్టారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ ఇబ్రహీంకు అందజేశారు. రఘుపతిపేట చౌరస్తాలో నిర్వహించిన సమావేశంలో ఆచారి మాట్లాడారు. వృద్ధులు, దివ్యాంగుల పెన్షన్లు వెంటనే పెంచాలని, రైతులందరికీ రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆమనగల్ మాజీ జెడ్పీటీసీ కండే హరిప్రసాద్, బాబీదేవ్, దుర్గాప్రసాద్, రాంభూపాల్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, రామచంద్రారెడ్డి, మట్ట నరేష్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

30న చలో కొండారెడ్డిపల్లి

ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు డిమాండ్‌తో ఈ నెల 30న చలో కొండారెడ్డిపల్లి నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆచారి డిమాండ్ చేశారు. బుధవారం కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కడ్తాల్ నుంచి ముఖ్యమంత్రి సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లి వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బాబిదేవ్, దుర్గప్రసాద్, రాంభూపాల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రాఘవేందర్‌గౌడ్, నర్సింహ, శేకర్‌రెడ్డి, నరేష్‌గౌడ్, నిరంజన్‌గౌడ్ తదితరులతోపాటు పలువురు పాల్గొన్నారు.

పేదలందరికీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

ఉప్పునుంతల: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలందరికీ అందుతున్నాయని బీజేపీ రాష్ట్ర నాయకుడు మండికారి బాలాజీ అన్నారు. సంపర్క్ అభియాన్‌లో భాగంగా బుధవారం మండలంలోని మర్రిపల్లి, దాసర్లపల్లి, రాయిచెడ్ గ్రామాల్లో నిర్వహించిన గడపగడపకు బీజేపీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. జిల్లా కార్యదర్శి సైదులుయాదవ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మహమ్మద్ అలీం, శ్రీనివాసులు, కొండల్‌గౌడ్, అంజి, శివశంకర్ పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లకే బీజేపీ మద్దతు

తెలకపల్లి: పూర్తిస్థాయిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు బీజేపీ మద్దతు ఇస్తుందని ఇందులో ముస్లింలను చేర్చితే ఎట్టిపరిస్థితుల్లో ఊరుకోమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టాసుధాకర్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రచేస్తోందన్నారు. బీఆర్ అంబేడ్కర్ కూడా మతపరమైన రిజర్వేషన్లు ఒప్పుకోలేదని గుర్తు చేశారు. మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, కిసాన్‌మోర్చా రమణారెడ్డి, బాబుసాగర్, శ్రీనివాసులు, రాముడు, అంజిరెడ్డి, రమేష్ తదితరుల పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ



ఉప్పునుంతల: మండలంలోని మర్రిపల్లిలో బుధవారం ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. గ్రామ కూడలిలో రైతు వేదిక సమీపంలో రోడ్డు పక్కన విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ, జిల్లా కార్యదర్శి సైదులుయాదవ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ అలీం, అంజి, శివశంకర్, ఎల్లయ్య యాదవ్, శ్రీనివాసులు, శివాజీ యూత్ సభ్యులు రమేష్, అంజనేయులు, తిర్పతయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ

బిజినేపల్లి: మండల కేంద్రానికి చెందిన 108 అంబులెన్స్ వాహనాన్ని ఉమ్మడి జిల్లా పోగ్రామ్ మేనేజర్ రవికుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను, ప్రథమ చికిత్స అందించే పరికరాలు, మందులు వంటి వాటిని పరిశీలించారు. సిబ్బంది వరలక్ష్మీ, పైలట్ జహంగీర్ ఉన్నారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో ఒకరికి జైలుశిక్ష

నాగర్‌కర్నూల్ క్రైం: డ్రంకెన్‌డ్రైవ్‌లో ఒకరికి న్యాయమూర్తి జైలుశిక్ష విధించినట్లు ఎస్‌ఐ గోవర్ధన్ తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం తెలకపల్లి మండలం గడ్డంపల్లికి చెందిన కొమ్ము నాగరాజు జిల్లా కేంద్రంలో డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడ్డాడు. బుధవారం నిందితుడిని ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శృతిదూత ఎదుట హాజరుపర్చగా ఒకరోజు జైలు శిక్షతో పాటు రూ. 200 జరిమానా విధించినట్లు తెలిపారు.

కల్వకుర్తి టౌన్: మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు జైలుశిక్షతో పాటుగా, జరిమానాను విధించనట్లు ఎస్‌ఐ మాధవరెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపాలిటీలోని సిలార్‌పల్లికి చెందిన శ్రీశైలంకు రెండు రోజుల జైలుశిక్ష, గాంధీనగర్‌కు చెందిన చక్రపాణికి ఒకరోజు జైలుశిక్షతో పాటు ఇరువురికి రూ.600ల జరిమానాను కల్వకుర్తి జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి కావ్య విధించిందని ఎస్‌ఐ తెలిపారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

అచ్చంపేట రూరల్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు శంకర్ డిమాండ్ చేశారు. ఈ నెల 8 నుంచి 10 వరకు కలకత్తాలో జరిగే స్కూల్ టీచర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రజతోత్సవాల వాల్‌పోస్టర్‌ను బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో విడుదల చేశారు. జీహెచ్‌ఎం గోపాల్, టీఎస్ యూటీఎఫ్ నాయకులు సూర్య, రామకృష్ణ, రవీందర్, రహీం, చంద్రకళ పాల్గొన్నారు.

సూరాపూర్‌లో వనమహోత్సవం

లింగాల: మండలంలోని సూరాపూర్‌లో బుధవారం వనమహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తీసిన గుంతలలో ఉపాధి కూలీలు, అధికారులు మొక్కలు నాటారు. ఎంపీడీఓ చంద్రశేఖర్, ఏపీఓ ఇమాంఅలీ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

చారకొండ: మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల పరిసరాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భగవాన్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



డ్రమ్‌సీడ్ పద్ధతితో వరిసాగు లాభదాయకం



పెద్దకొత్తపల్లి: డ్రమ్‌సీడ్ పద్ధతితో వరిసాగు లాభదాయకమని వ్యవసాయ విస్తరణాధికారి అనిల్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయిలో వరిసాగును పరిశీలించారు. డ్రమ్ సీడ్ యంత్రాన్ని ఉపయోగించి వరిసాగు చేస్తే రైతులకు వచ్చే లాభాలను తెలిపారు. డ్రమ్ సీడ్ ద్వారా వరి విత్తనాలు విత్తుకున్నప్పుడు 12 గంటల పాటు విత్తనాలను నానబెట్టి 24 గంటలు మండే కట్టి పగిలిన గింజలను డ్రమ్‌లో వేసి లాగాలని సూచించారు. ఈ పద్ధతిలో సాగు చేయడం ద్వారా శ్రమ, ఖర్చులు, సమయాన్ని తగ్గించుకొని నీటిని ఆదా చేసుకోవచ్చన్నారు. ఎకరాకు 8 నుంచి 12 కిలోలు సరిపోతాయని డ్రమ్ సీడ్‌ను ఒక్కసారి లాగితే 8 బస్తాలు పండుతాయని పేర్కొన్నారు. రైతులు సుధాకర్‌రావు, రాజాలు, పురుషోత్తంరావులు పాల్గొన్నారు.

42శాతం రిజర్వేషన్ అమలు చేయాలి



బిజినేపల్లి: బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు అప్పల మాసయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని కోరారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించే బీసీల సమావేశానికి బీసీలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు సత్యశీలాసాగర్, రామన్‌గౌడు, శ్రీనివాసులు, కరుణాకర్, ఈర్ల శ్రీకాంత్, యాదగిరి పాల్గొన్నారు.

ముమ్మరంగా క్షయవ్యాధిగ్రస్తుల గుర్తింపు

నాగర్‌కర్నూల్ క్రైం: క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తింపు వేగవంతం చేస్తున్నామని డాక్టర్ వాణి అన్నారు. పెద్దముద్దునూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తూడుకుర్తిలో బుధవారం ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు నిర్వహించి క్షయ వ్యాధి, ఎయిడ్స్ వ్యాధి గుర్తింపు కోసం మొబైల్ ఎక్స్‌రే ద్వారా వ్యాధి అనుమానితులను గుర్తించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షయవ్యాధి సోకినవారు వైద్యులను సంప్రదిస్తే వైద్యం అందించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. ప్రత్యేక శిబిరంలో షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సాయి, ఎంపీహెచ్‌ఈఓ ఎండీ ఫసి, సూపర్‌వైజర్లు జ్యోతి, శ్రీనివాస్, రాజకుమార్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ రమేష్ పాల్గొన్నారు.

చెత్త సేకరణ యూనిట్ పరిశీలన

తిమ్మాజిపేట: మండల కేంద్రంలో చెత్త సేకరణ యూనిట్‌ను బుధవారం అధికారులు పరిశీలించారు. స్వయం సహాయక సంఘాల గ్రూపు లీడరు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెత్త సేకరణ యూనిట్ బుధవారం ఎంపీడీఓ లక్ష్మీదేవి పరిశీలించారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ ఊషన్న, శేఖర్ ఉన్నారు.

ఆర్టీసీ కార్గో సర్వీస్ ద్వారా రాఖీల చేరవేత

కొల్లాపూర్: ఆర్టీసీ కార్గో సర్వీస్ ద్వారా రాఖీలు చేరవేయనున్నట్లు కొల్లాపూర్ డిపో మేనేజర్ ఉమాశంకర్ వెల్లడించారు. ఈమేరకు బుధవారం కొల్లాపూర్ బస్టాండ్‌లో రాఖీల చేరవేతకు సంబంధించిన బ్రోచర్లను విడుదల చేశారు. దూర ప్రయాణం చేయలేని మహిళలు కార్గో సర్వీస్ ద్వారా సోదరులకు రాఖీలు, మిఠాయిలు పంపించవచ్చని వివరించారు. వివరాలకు సెల్ నం. 9154298611ను సంప్రదించాలని తెలిపారు.

మహిళా అదృశ్యం: కేసు నమోదు

ఊర్కొండ: మహిళా అదృశ్యమైన ఘటన మండలంలోని జికినాలపల్లిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ కృష్ణదేవ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వివాహిత మారతమ్మ ఈ నెల 1వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లింది. ఎంత వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో బాధిత కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

కొల్లాపూర్: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కొల్లాపూర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశమై మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.8,157 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. నాయకులు కార్తీక్, రిజ్వాన్, మణిదీప్, శివయాదవ్, ఫయాజ్, ప్రద్వీన్, అభినయ్ తదితరులు ఉన్నారు.

విప్లవ గాయకుడు గద్దర్‌కు నివాళి



మన్ననూర్: శ్రీశైలం–హైద్రాబాద్ ప్రధాన రహదారిలో గద్దర్ విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎల్లస్వామి, నాసరయ్య, వెంకటేశ్వర్లు, రాంకోటి, లక్ష్మీనారాయణ, పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గద్దర్ వర్ధంతిని నిర్వహించారు. ఆనంద్‌కుమార్, రాజేందర్, శేకర్ పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలో విప్లవ గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి కళాకారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బొజ్జయ్య, భిక్షపతి, నిరంజన్, పుల్లయ్య, హన్మంత్, కృపానందం, శంకరయ్య, వెంకటయ్య, పాండు, రాము, శ్రీను, తదితరులు ఉన్నారు.

వ్యక్తి అదృశ్యం: కేసు నమోదు

కల్వకుర్తి టౌన్: కూలీ పనులకు వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిన వ్యక్తి కనిపించకుండా పోయిన ఘటనపై బుధవారం కేసునమోదు చేసినట్లుగా ఎస్‌ఐ మాధవరెడ్డి తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో నివాసముండే రవి మూడు నెలల కిందట కూలీ పనులకు వెళ్తున్నాని చెప్పి ఇంట్లో వెళ్లాడు. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. అతని భార్య స్వరూప ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

పకడ్బందీగా మెనూ అమలు చేయాలి



కందనూలు: ప్రభుత్వం సూచించిన ప్రకారం మెనూ పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉయ్యాలవాడ మహాత్మాజ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో పదిరోజుల కిందట అస్వస్థకు గురైన విద్యార్థుల ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. బియ్యాన్ని పరిశీలించి, బియ్యం స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. కలెక్టర్ వెంట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

కొత్త పద్ధతులను పాటించాలి



తాడూరు: మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయంలో అధునాతన పద్ధతులను రైతులు పాటించాలని పాలెం వ్యవసాయ డీన్ ప్రొఫెసర్ పుష్పవతి అన్నారు. బుధవారం వ్యవసాయ కళాశాల పాలెం ఆధ్వర్యంలో మండలంలోని దత్తత తీసుకున్న తుమ్మలసుగుర్‌లో ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సింగిల్ విండో అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, ఏఓ సందీప్‌కుమార్, డాక్టర్ ప్రగతికుమార్, ప్రశాంత్, నాగస్వాతి, భానుశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించాలని వినతి

కొల్లాపూర్ రూరల్: పట్టణంలో ఉన్న ఎస్సీ గురుకులలో జూన్, జూలై, ఏప్రిల్ బిల్లులు చెల్లించి తర్వాత కొత్త టెండర్లు వేయాలని పాత టెండరుదారులు బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కొత్త టెండర్లలో పాత వారికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టెండర్ దారులు, రాజ్‌కుమార్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్‌ఎస్‌లో తాగునీటి కొరత

కందనూలు: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో తాగునీటికోసం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగారుబాబు పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని ఏబీవీపీ నాయకులు పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ కుమార్, జిల్లా కేలో భారత్ కన్వీనర్ రమేష్, కళాశాల ప్రెసిడెంట్ శివ, రమేష్, ఏబీవీపీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

చారకొండ: వాహనదారులు సంబంధిత వాహన పత్రాలు తప్పనిసరిగా ఉంచుకోవాలని ఎస్‌ఐ శంషోద్దిన్ అన్నారు. చారకొండ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం జడ్చర్ల– కోదాడ జాతీయ రహదారిపై చారకొండ సమీపాన టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. హెడ్‌కానిస్టెబుల్ తిరుమల్ రావు, పోలిసులు ప్రశాంత్ ,శేఖర్ తదితరులు ఉన్నారు.

నవోదయను సందర్శించిన కస్తూర్బా విద్యార్థినులు

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయం 9వ, 10వ తరగతి విద్యార్థినులు బుధవారం బిజినేపల్లి మండలంలోని వట్టెం నవోదయ విద్యాలయాన్ని సందర్శించినట్లు ఎస్‌ఓ పరిమళ తెలిపారు. కార్యక్రమంలో విద్యాలయం సిబ్బంది అనూష, శ్రీలత, యాదమ్మ, స్వరూప, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి



నాగర్‌కర్నూల్‌లో జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విశ్రాంత ఉద్యోగులు



కల్వకుర్తిలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది



అచ్చంపేటలో నివాళులర్పిస్తున్న నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. తొలి, మలిదశ తెలంగాణ పోరాటంలో జయశంకర్ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని పలువురు వక్తలు కొనియాడారు.

- జిల్లా కేంద్రంలో విశ్రాంత ఉద్యోగస్తుల ఆధ్వర్యంలో రాధాకృష్ణ భవన్‌లో ప్రొ.జయశంకర్ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ చిన్నమ్మ హాజరయ్యారు.
- కల్వకుర్తి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి, మండలంలోని ఎల్లికల్ పాఠశాలలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.
- తాడూరు ఎంపీడీఓ కార్యాలయంలో తహసీల్దార్ జయంతి, ఎంపీడీఓ ఆంజనేయులు, చారకొండ మండలంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో తహసీల్దార్ అద్దంకి సునీత, ఎంపీడీఓ శంకర్ నాయక్‌లు, వెల్దండ ఎంపీడీఓ ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లక్ష్మణ్, తిమ్మాజిపేటలో తహసీల్దార్ రామకృష్ణయ్య, కోడేరు పాఠశాలలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన కృషిని వివరించారు.
- ఈగలపెంటలోని భూగర్భ కేంద్రం పరిపాలన కార్యాలయం శక్తి సదన్ వద్ద ఇంజినీర్లు, ఉద్యోగులు జయశంకర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.
- అమ్రాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ మాడల్ డిగ్రీ కళాశాలలో, కొల్లాపూర్‌లోని ప్రభుత్వ పీజీ కళాశాలలో, ఉప్పునుంతల స్థానిక బాలుర ప్రాథమిక పాఠశాలలో ప్రిన్సిపాల్స్, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.